స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 72 | శుక్రవారం, 31 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 72 | FRIDAY, JULY 31, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

- దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

2 లో..

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు
# పార్లమెంట్ ఆమోదం

- బిల్లుకు ఇప్పటికే ఆమోదం తెలిపిన లోక్‌సభ
- రాహుల్‌కు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు
- వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం
- లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు



న్యూఢిల్లీ: యాంటీ పేపర్ లీక్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, రాజ్యసభలోనూ ఆమోదం పొందడంతో చట్టరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు విపక్షాల ఆందోళనల నడుమ మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. దీంతో ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' పార్లమెంట్ ఆమోదం తెలిపినట్లు అయ్యింది. రాష్ట్రపతి లాంఛనప్రాయ ఆమోదం అనంతరం ఈ కఠిన చట్టం దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది. అయితే, అంతకుముందు యాంటీ పేపర్ లీక్‌పై చర్చ సందర్భంగా ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. ఈ అంశంపైన మాట్లాడిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సుదీర్ఘ చర్చలో లేవనెత్తిన కొన్ని అంశాలను నేను ప్రస్తావించాలని అనుకుంటున్నాను. అయితే అంతకుముందు మేము ఈ బిల్లును అత్యంత వినయంతో తీసుకువచ్చామని, ఇక్కడ చెప్పిన ప్రతి మాటను నేను చాలా శ్రద్ధగా గమనించాను. నేను ప్రారంభంలోనే చెప్పినట్లుగా మేము దీనిని ప్రతిష్ఠాత్మక అంశంగా భావించడం లేదు. ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మకమైన సూచనల ద్వారా ప్రయోజనం పొందుతామనే ఆశతోనే తీసుకువచ్చాం. కానీ, సభ నాయకులు జేపీ నడ్డా ఇప్పటికే చెప్పినట్లుగా, అభ్యంతరాలను గట్టిగా లేవనెత్తిన సభ్యుల్లో చాలామంది, తమ సమస్యలు, అంశాలకు సమాధానం చెప్పే సమయానికి సభ నుంచి వాకౌట్ చేయడం దురదృష్టకరం. అయినా, వారు బయట ఎక్కడో ఒకచోట నన్ను గమనిస్తూనే ఉంటారని నాకు నమ్మకం ఉంది. కాబట్టి, నేను వారిని నిరాశపరచను. లేవనెత్తిన అంశాల్లో, ఇతరులకు కూడా మిగతా 2లో..

## విద్యాశాఖకు నేనెందుకు
# రాజీనామా చేయాలి?
### సమాజ మార్పు కేసమే ఆ శాఖ బాధ్యతలు తీసుకున్నా

- ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచినందుకా?
- నర్సరీ నుంచి బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నందుకా?
- ఐటిఐలను ఏటీసీలుగా మార్చినందుకా?
- ప్రపంచంతో విద్యారంగం పోటీపడేలా చేస్తున్నందుకు రాజీనామా చేయాలా?
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార బాధ్యత తీసుకుంటా
- విద్యకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధం
- ఏడాదికి 10 నుంచి 12 మంది టీచర్లను విదేశాలకు పంపిస్తా
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం
- ఉపాధ్యాయుల పదోన్నతులపై అనుమానాలు వద్దు
- 2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా
- ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో స్టడీ చేసివచ్చిన ఉపాధ్యాయులతో సీఎం ఇంటరాక్ట్






హైదరాబాద్ ప్రతినిధి, జులై 30 (వార్త వేదిక సూర్య): ఆర్థిక సమస్యలు వెనకబాటుతనానికి కారణం కావటం లేదని, కేవలం విద్య లేకపోటవమే కారణమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికోసం కృషి చేయాలని ఉపాధ్యాయుల బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మండల స్థాయిలో పాఠశాలల సమస్యలను ఉపాధ్యాయ సంఘాలు డిసెంబర్ నాటికి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. 2034 వరకు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్‌రెడ్డి మధ్యతరగతి నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను సీఎం అయ్యానని గుర్తుచేశారు. ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యా విధానాలు, పాఠశాలలు మిగతా 2లో..





## ప్రాజెక్టులకు
# భారీ వరద

- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు
- పలుచోట్ల పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు..
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ బ్యారేజ్‌కు పోటెత్తుతున్న వరద.. 85 గేట్లు ఎత్తివేత
- కడెం ప్రాజెక్ట్‌కు భారీగా వరద.. 6 గేట్లు ఎత్తివేత!
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 46,410 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత
- శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం
- ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- వర్షాలపై మంత్రి కోమటిరెడ్డి, సీఎస్ ఆరా
- అధికారులతో మంత్రి పొంగులేటి టెలీకాన్ఫరెన్స్
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన

తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, జులై30 (వార్త వేదిక సూర్య): వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటి పారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు మిగతా 2లో..

# కూరగాయల సాగును ప్రోత్సహించండి

- సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి
- ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి
- నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ




హైదరాబాద్, జులై30 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ మిగతా 2లో..

## వర్షాలతో రైతులకు ఊరట

- ఆరుతడి పంటల ప్రోత్సాహానికి చర్యలు
- రైతుల జీవనోపాధికి సంబంధించి పలు సూచనలు
- సిఎంకు సమర్పించిన నివేదికపై చిన్నారెడ్డి వివరణ

2 లో..



## యువ ఇంజినీర్లను అవమానించే హక్కు ముఖ్యమంత్రికి లేదు

- కించపరిచే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్, జులై 30 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ యువ ఇంజినీర్ల ప్రతిభను కించపరిచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ యువతను క్రిమినల్ వేస్ట్ అంటూ అవమానించడం ముఖ్యమంత్రి అహంకారానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఈ మేరకు మిగతా 2లో..

## లష్కర్ బోనాల ఉత్సవాలకు
# గవర్నర్‌కు ఆహ్వానం

- లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి కొండా సురేఖ
- తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ బోనాలలకు హాజరు కావాలని ఆహ్వానం



హైదరాబాద్, జులై 30 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లో జరిగే ప్రసిద్ధ లష్కర్ బోనాల మహోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గురువారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన మంత్రి, రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఉజ్జయిని మహంకాళి మిగతా 2లో..



## అంగన్‌వాడీ వ్యవస్థ
# మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, జులై 30 (వార్త వేదిక సూర్య): అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 72
శుక్రవారం 31 జులై, 2026

# నేనెందుకు రాజీనామా చేయాలి?

(మొదటి పేజీ తరువాయి)

అవలంభిస్తున్న విధానాలను స్టడీ చేసి వచ్చిన ఉపాధ్యాయులతో సీఎం ఇంటరాక్ట్ అయ్యారు.

### విద్యార్థుల భవిష్యత్ కోసమే విద్యాశాఖ తీసుకున్నా

అధికారం, ఓట్లు ఎక్కువగా వచ్చే శాఖలపైనే సాధారణంగా అందరికీ మక్కువ ఉంటుందని ఓట్లు రావని తెలిసినా విద్యార్థుల భవిష్యత్తు, సమాజంలో మార్పు కోసమే తాను విద్యా శాఖ తీసుకున్నానని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడాలన్నదే లక్ష్యమన్నారు. అయితే కొందరు విద్యాశాఖకు మంత్రి లేదని త్వరగా ఆ శాఖకు ఓ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారన్న సీఎం, అయితే ఏ కారణంతో తాను విద్యా శాఖకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. గవర్నమెంట్ స్కూల్స్‌లో చేరుతున్న వారి సంఖ్య పెంచినందుకా? లేక విద్యార్థులకు అల్పాహార పథకం తీసుకు వచ్చినందుకు రాజీనామా చేయాలా అని మండిపడ్డారు. విద్యారంగానికి పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్దితీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి



12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. అమెరికాపైనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల వైపు దృష్టి సారించాలని, భాష అనేది కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధా న మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివ రించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మను గడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెళకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

### 2034 వరకు నేనే ముఖ్యమంత్రి

ఇదే క్రమంలో తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తెలంగాణ తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ రెడ్డి రానున్న ఐదేళ్లపాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలనికోరారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం కష్టపడాలని ఉపాధ్యాయుల సమస్యలను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని భవిష్యత్తులోనూ వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడు కట్టుబడి ఉంటామన్నారు.

# కూరగాయల సాగును ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్పిం'రక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి? పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రావిణ ప్రాంతాల్లో డైరీ యనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షిం చేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు, గ్రావిణాభివృద్ధి తదితర రంగాలను పరిరక్షించేందుకు రూపొందించిన రాష్ట్ర స్థాయి సమగ్ర కార్యాచరణ నివేదికను నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బోధి సెంటర్ లో అందజేశారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ సీనియర్ అధికారులు కృపాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం విడియా సెంటర్ లో నిపుణుల కమిటీ ఛైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో ఏర్పడే సవాళ్లను ముందుగానే అంచనా వేసి, వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. రైతులకు నష్టం తగ్గించేలా నీటి వినియోగంలో పొదుపు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, నాణ్యమైన విత్తనాల అందుబాటు, పశుగ్రాస భద్రత, ఉద్యాన పంటల విస్తరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు వంటి అంశాలకు నివేదికలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## వర్షాలతో రైతులకు ఊరట

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి తెలిపారు. ఈ వర్షాలతో లభించిన తేమను, అందుబాటులోకి వచ్చిన నీటిని సమర్థవంతంగా వినియోగించుకొని ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటలను విజయవంతంగా సాగు చేసుకునేలా ప్రభుత్వం అమలు చేయదగిన ఆచరణాత్మక సూచనలను కమిటీ ప్రభుత్వానికి అందజేస్తుందని చెప్పారు. అనంతరం వివిధ శాఖల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా రూపొందించిన నివేదికలోని ముఖ్యాంశాలను కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నివేదికలో తక్షణ, మధ్యకాల, దీర్ఘకాల కార్యాచరణ ప్రణాళికలతో పాటు రైతుల జీవనోపాధి పరిరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, పశుగ్రాస భద్రత, గ్రామీ ణ ఉపాధి కల్పన వంటి అంశాలపై సమగ్ర సిఫార్సులు చేశారు. రాష్ట్రంలో సాధారణ నైరు తి రుతుపవనాల వర్షపాతం 740.60 మిల్లీవిటర్లు కాగా, జూలై 27 నాటికి 234.80 మిల్లీవిటర్ల వర్షపాతం మాత్రమే నమోదై, సాధారణంతో పోలిస్తే సుమారు 30 శాతం లోటు నమోదైనట్లు కమిటీ పేర్కొంది. రాష్ట్రంలోని అత్యధిక జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టం కూ డా గణనీయంగా పడిపోయినట్లు నివేదికలో వివరించింది. వర్షాభావ పరిస్థితుల ప్రభావం తో సాగు విస్తీర్ణం తగ్గినందున, నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలకు బదులుగా కంది లు, పెసలు, మినుములు, మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, నూనెగింజలు, కూరగాయ లు, పశుగ్రాస పంటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను గ్రామాల వారీ కార్యాచరణ ప్రణాళికతో విస్తృతంగా ప్రోత్సహించాలని కమిటీ సూచించింది.

# ప్రాజెక్టులకు భారీ వరద

(మొదటి పేజీ తరువాయి)

10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ'లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 విటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎసఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సవిక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియనుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించా రు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగు వ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు, పరివాహక ప్రాంతం లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తం గా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 77,442 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి అవుట్ ఎ'లోగా 67, 000 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి చీకుపల్లి అటవీప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగర బొగత జలపాతం ఉప్పొంగింది. జలపాతం ముందు ఉన్న సెల్ఫీ వ్యూ పాయింట్‌పై నుంచి స్విమ్మింగ్ పూల్ విదుగా ఉధృతంగా ప్రవహించింది. దీంతో బొగత సందర్శనకు అటవీశాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అనుమతి నిలిపివేశారు.

### కడెం ప్రాజెక్ట్‌కు పోటెత్తిన వరద.. 6 గేట్లు ఎత్తివేత!

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్ట్‌కు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో అప్రమత్తమైన అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రాజెక్ట్‌లోకి ప్రస్తుతం 73 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.అప్రమత్తమైన అధికారులు 6 వరద గేట్లను ఎత్తారు. దీంతో 48 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 3.495 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 693.725 అడుగులు 2.212 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుందని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

### శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

కృష్ణా నది ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి 79,403 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 824.80 అడుగులు.. నీటి నిల్వ 44.6090 టీఎంసీలుగా నమోదయింది. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేదు. వరద ఉధృతితో జూరాల జలాశయం కళకళలాడుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి మదు రోజులుగా దిగువకు కృష్ణా జలాలు విడుదల చేస్తుండటంతో జూరాలలో క్రమేపీ మట్టం పెరుగుతోంది. జూరాలలో గురువారం ఉదయం 80వేల క్యూసెక్కులుగా నమోదైంది. జలవిద్యుత్ ఉత్పత్తితో 47వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. 10 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీరు విడుదల చేశారు.

### మేడిగడ్డకు పోటెత్తుతున్న వరద.. 85 గేట్లు ఎత్తివేత

మేడిగడ్డ బ్యారేజ్‌కి గురువారం 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజీకి వరద ప్రవాహం మరింత పెరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా ఇన్‌ఫ్లో

ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 46,410 క్యూసెక్కుల భారీ ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా బాహుబలి మోటార్లను ఆపరేట్ చేస్తూ మధ్య మానేరు జలాశయానికి నీటిని తరలిస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశాయి.

### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా గత 48 గంటలుగా ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జగిత్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు ఇవాళ సెలవు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దుల్లో కురుస్తున్న వర్షాలకు పెన్‌గంగా నది ఉప్పొంగుతోంది. దీంతో ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్, తిర్యాని మండలాల్లోని 12 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఇక జగిత్యాల జిల్లాలోని రాయికల్, బీర్పూర్ మండలాల్లో 9 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. మేడారంలో జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగులో స్నానానికి దిగి గట్కేసర్‌కు చెందిన ఓ భక్తుడు గల్లంతయ్యాడు. కన్నాయిగూడెంలో అత్యధిక వర్షపాతం నమోదవడంతో వరద బాధితుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### ఆదిలాబాద్, జగిత్యాలకు రెడ్ అలర్ట్

తీవ్ర వాయుగుండం నేపథ్యంలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుసాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం గురువారం వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు జగిత్యాల జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉమ్మడి నిజామాబాద్‌తోపాటు రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్‌తోపాటు హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

### వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు.

### అధికారులతో మంత్రి పొంగులేటి టెలికాన్ఫరెన్స్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గురువారం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడిచిన 2రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా హైడ్రా, జిహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

## యువ ఇంజినీర్లను అవమానించే హక్కుముఖ్యమంత్రికి లేదు

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన కేటీఆర్, రాష్ట్ర యువత సామర్థ్యాన్ని తక్కువ చేసి మాట్లాడే హక్కు ముఖ్యమంత్రికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తన జీవితంలో ఎప్పుడైనా పోటీ పరీక్ష రాశారా, ఏదైనా ఉద్యోగానికి ఇంటర్వ్యూకు హాజరయ్యారా, వృత్తిపరమైన సంస్థలో పనిచేసిన అనుభవం ఉందా అని వరుస ప్రశ్నలు సంధించారు. తెలంగాణ యువత తమ ప్రతిభతో దేశ, విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్న సమయంలో వారిని అవమానించే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ విమర్శలు చేసిన కేటీఆర్, దేశానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను అందిస్తున్న తెలంగాణ యువతను కించపరచడం సమంజసం కాదన్నారు. సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని రాష్ట్ర యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధం ఉన్న కొన్నింటిని ప్రస్తావించే ముం దు, ఇది భారతదేశంలోని ప్రతి పౌరుడికి సంబం ధించిన అంశం. వాస్తవానికి, ఇది ప్రతి తల్లిదండ్రు లు, ప్రతి కుటుంబం, ఈ దేశంలోని ప్రతి పౌరుడికి సంబంధించిన విషయం. ఎందుకంటే ప్రధాన మం త్రి మోదీ అభివర్ణించిన వికసిత్ భారత్ 2047 (అభి వృద్ధి చెందిన భారత్ 2047) లక్ష్య సాధనలో ఈ చిన్న పిల్లలే మన అత్యంత గొప్ప పెట్టుబడి. అని జితేంద్ర సింగ్ అన్నారు. ఈ సవరణ చట్టం ప్రకా రం, ఇకపై పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వ్యక్తుల జైలు శిక్షను గరిష్టంగా 10 ఏళ్లకు పెంచడంతో పా టు జరిమానాను 50 లక్షలకు పెంచారు. వ్యవస్థీ కృత నేరాలు, పేపర్ లీక్ ముఠాలకు 7 నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, 10 కోట్ల జరిమానా విధించే కఠిన ని బంధనలు ఇందులో చేర్చారు. అలాగే, పరీక్షా అక్ర మాలకు సహకరించే సర్వీస్ ప్రొవైడర్లకు విధించే గరిష్ట జరిమానాను 5 కోట్లకు పెంచి, వారిని 8 ఏళ్ల పాటు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టనున్నారు. ఈ కేసులను వే గంగా విచారించేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పా లిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏ ర్పాటు చేయనుండగా.. కేవలం రెండు నెలల్లోగా దర్యాప్తును, ఛార్జిషీట్ దాఖలు చేసిన మూడు నెలల్లో గా విచారణను పూర్తి చేయాలని ఈ కొత్త చట్టం స్పష్టంగా నిర్దేశిస్తోంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీ చేశారు. సభలో అగౌరవకరమైన భాషను ఉప యోగించినట్లు అందులో చెప్పారు. ఈ నోటీసును స్వీకరించాలని సమగ్ర పరిశీలన కోసం ప్రివిలేజ్ కమిటీకి సిఫార్సు చేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

### వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

వందేమాతరం గేయాన్ని అవమానిం చడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆ మోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొంది న బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది.

## అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక పక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికా రులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక పక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## లష్కర్ బోనాల ఉత్సవాలకు గవర్నర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి లష్కర్ బోనాల వేడుకలకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఆహ్వాన పత్రికను గవర్నర్‌కు చదివి వినిపించారు. తెలంగాణ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలకు రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ హాజరు కావడం ద్వారా ఉత్సవాల వైభవం మరింత పెరుగుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఉజ్జయిని మహంకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

భద్రాద్రి కొత్తగూడెం, జులై30 (వార్త వేదిక సూర్య):

పేదలకు ఇంటిచింత లేకుండా చేయాలనే ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విడతల వారీగా పేదలందరికి ఇంటికలను సాకారం చేస్తామని అన్నారు. గత బిఆరఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్‌లో 'లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు.



# రంగారెడ్డి



## బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి: బీసీ హక్కుల సాధన సమితి

రాజేంద్రనగర్, జులై 30 ( వార్త వేదిక సూర్య ) :
బీసీ హక్కుల సాధన సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం గురువారం రాజేంద్రనగర్ మండల కార్యాలయంలోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో జే ఆనంద్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర నియంత్రణ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలు, శాసనసభ, పార్లమెంట్‌లలో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్‌లో 50 శాతం నిధులను బీసీల అభివృద్ధికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునఃసమీక్షించాలని, టీజీపీఎస్సీ 29వ జీవోను రద్దు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం ఉప కోటా కల్పించాలని కోరారు. అనంతరం రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాల బీసీ హక్కుల సాధన సమితి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు, బీసీ హక్కుల సాధన సమితి ప్రతినిధులు, భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కొత్త ప్రేమకథ చిత్రానికి శ్రీకారం..

### గగన్‌పహాడ్ యువ నటుడు కిరణ్ గౌడ్‌కు సినీ అవకాశాలు

రాజేంద్రనగర్, జులై 30 ( వార్త వేదిక సూర్య ) :



ప్రముఖ దర్శకుడు దీక్షిత్ మీర్జాపురం దర్శకత్వంలో ఓ కొత్త ప్రేమకథా చిత్రం ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో గతంలో చిత్రం సీను, పీడీ, వెంకీ, బొమ్మరిల్లు, ఆర్య, మిస్టర్ మిడిల్ క్లాస్, పొలిమేర–2 వంటి చిత్రాల్లో నటించిన చిత్రం సీను కీలక పాత్రలో నటి స్తున్నారు. ఈ సినిమాలో కిరణ్ గౌడ్ (గగన్‌పహాడ్), యేష్ మాస్టర్, ప్రశాంత్ యాదవ్ గోదాలి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అలాగే ఈ చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు కొత్త హీరో, కొత్త హీరోయిన్‌ను పరిచయం చేయనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. శంషాబాద్ సమీపంలోని ధర్మగిరి ఆలయం పరిసర ప్రాంతాల్లో సినిమా చిత్రీకరణ జరగనుంది. ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో రూపొందు తున్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక బృందం, విడుదల తేదీ తదితర పూర్తి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 30(వార్త వేదిక సూర్య)



ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. గురువారం తార్నాకలోని నాగార్జున నగర్ ప్రాంతంలో వర్షాల నేపథ్యంలో రోడ్డుపై నేలకొరిగిన చెట్ల ఉండిపోవడంతో స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని స్థానికులు తెలియజేయడంతో బిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం జీహెచ్ఎంసీ సిబ్బంది, సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్ల దుంగలను తక్షణమే తొలగించేలా చర్యలు చేపట్టించారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డును పూర్తిగా శుభ్రం చేసి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల భద్రత, సౌకర్యమే తమకు ముఖ్యమని, ప్రజా సమస్యలు ఎక్కడ ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వేగంగా స్పందించి పనులను పూర్తి చేసిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఇదే విధంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె పేర్కొన్నారు.

## ఆషాడ బోనాల మహోత్సవాలకు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డికి ఆహ్వానం

రాజేంద్రనగర్, జులై 30 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి మైలార్దేవ్‌పల్లి డివిజన్‌లో ఆగస్టు 2న జరగనున్న ఆషాడ మాస బోనాల మహోత్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరిస్తూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన గొప్ప ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ, బోనాల మహోత్సవాలకు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆక్యం రాఘవేంద్ర యాదవ్, మైసిరెడ్డి క్రాంతి, మహేందర్, శాంతిరాజ్, అఖిల్, నిఖిల్, నితిన్, చిరు, పవన్, అనిల్, చిన్న, కున్సి సోను తదితరులు, యువకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై రాజేంద్రనగర్ జోన్‌లో

# సమీక్ష సమావేశం






### ప్రశాంతంగా, విజయవంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :
రానున్న గణేష్ ఉత్సవాలు--2026ను పురస్కరిం చుకుని రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, రెవెన్యూ, జలమండలి తదితర అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వినాయక మండపాల ఏర్పాటు ప్రాంతాలు, నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను పటిష్ఠంగా చేపట్టాలని, తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించి రాజేంద్రనగర్ జోన్‌కు ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నలుగురు ముఖ్యమంత్రుల సహకారంతో రాజీవ్ పార్క్ అభివృద్ధి





### - త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ప్రారంభం
### - టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి జూలై 30:
సంగారెడ్డి పట్టణంలో రాజీవ్ పార్క్ ఏర్పాటు, అభివృద్ధిలో నలుగురు ముఖ్యమంత్రుల సహకారం ఉందని జగ్గారెడ్డి అన్నారు. గురువారం ఆయన రాజీవ్ పార్క్ ను సందర్శించి , జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్ మొత్తం కలియ తిరుగుతూ జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను స్వయంగా పరిశీలించారు. ఫౌంటెన్ పునరుద్దన పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ పార్క్ కు అనుమతులు మంజూరు చేశారన్నారు. అనంతరం సీఎం రోశయ్య శంకుస్థాపన చేయగా, సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో రాజీవ్ పార్క్ పూర్తిగా చెడిపోయి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీ కే శ్రీదేవి సహకారంతో మరో రూ. 3 కోట్ల నిధులతో రాజీవ్ పార్క్ ను మొదటి దశగా అభివృద్ధి చేశామని, మరో రూ. 6 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాజీవ్ పార్క్ ను తిరిగి ప్రారంభిస్థామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిశన్ నాయకులు బొంగుల రవి,కూన సంతోష్,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, శ్రీహరి,కౌన్సిలర్లు మహేష్, నవాజ్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

### - 12 ఏళ్లగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం



సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జూలై 30:
సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్ మేట్ నోట్ బుక్ లు, క్రేయాన్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ కిట్లతో పాటు భోజనం ప్లేట్లను పంపిణీ చేసింది. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతుగా, గత 12 సంవత్సరాలుగా గీతం నిరంతరం నిర్వహిస్తున్న సుదీర్ఘకాల అవుట్–రీచ్ కార్యక్రమంలో ఇది ఒక భాగం. ఈ పంపిణీ కార్యక్రమం, 'వ్యర్థాల నుంచి సంపద' అనే నినాదంతో గీతం చేపడుతున్న సుస్థిరతా ప్రయత్నం. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ఆతిథ్య విభాగం సహకారంతో ప్రాంగణం నుంచి చదివేసిన వార్తాపత్రికలు, పాత రికార్డులు, పుస్తకాలు, ఇతర పునర్వినియోగ కాగితపు సామగ్రిని సేకరిస్తారు. ఈ సామగ్రిని రీసైక్లింగ్ కోసం ఐటీసీ పేపర్ బోర్డ్స్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ విభాగానికి అప్పగిస్తారు. ప్రతిఫలంగా, ఐటీసీ క్లాస్ మేట్ విద్యా ఉత్పత్తులను అందిస్తుంది. వీటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత రెండింటినీ గీతం ప్రోత్సహిస్తోంది. ఈ విద్యా కిట్లను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, గీతం పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనూజ్ తదితరులు పంపిణీ చేయగా, ఇ-క్లబ్ చైర్మన్ మాధవ్ భాస్కర్, ఇ-క్లబ్ సభ్యులు సహకరించారు. విద్యార్థులు నోట్ బుక్ లు, స్టేషనరీ కిట్లను ఎంతో ఉత్సాహంగా స్వీకరించి, చిరునవ్వులతో, హృదయపూర్వక కృతజ్ఞతతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గీతం, ఐటీసీ అందిస్తున్న నిరంతర మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించే కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య, పర్యావరణ సుస్థిరత, అర్థవంతమైన సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని చెప్పారు.

## ఇండ్లపై నుండి విద్యుత్ తీగలను తొలగించండి

### సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఏఈ
### కార్యనిర్వాహక ఇంజనీర్ ఏడీఈ
### విద్యుత్ శాఖ, కందుకూర్



మహేశ్వరం జూలై 30 వార్త వేదిక సూర్య
,మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దావూద్‌గూడ గ్రామంలో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలను వెంటనే మార్చి గ్రామస్తుల ప్రాణాలను కాపాడవలెనని వినతి. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం, దావూద్‌గూడ గ్రామంలో పలువురు గ్రామస్తుల ఇళ్లపై నుంచి అధిక వోల్టేజ్ విద్యుత్ తీగలు వెళ్లడంతో ఎప్పటికప్పుడు ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ సమస్యను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ పెద్దలతో కలిసి సుమారు ఎనిమిది నెలల క్రితమే మీ దృష్టికి తీసుకువచ్చి, విద్యుత్ తీగలను మార్పు చేయాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించాము. అయితే, ఇప్పటి వరకు విద్యుత్ శాఖ నుంచి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరం. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రమాదం మరింత పెరిగి, గ్రామస్తుల ప్రాణాలు ఆస్తులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దానికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని తెలియజేస్తున్నాము. అందువల్ల, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దావూద్‌గూడ గ్రామంలో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలను అత్యవసరంగా పరిశీలించి, వెంటనే మార్పు చేయవలసిందిగా మనవి చేస్తున్నాము

## రేషన్ కార్డు ఈ కేవైసీ గడువు పొడిగించాలి

### ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్



చౌటుప్పల్ జులై 30 వార్తా వేదిక సూర్య
సమాచార హక్కు రక్షణ చట్టం –2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఈ కేవైసీ గడువు జులై 31 తేదీ వరకు ఉండడం వలన కొంతమంది వి ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ లేకపోవడం వలన ప్రజలు అయోమయం అవుతున్నారు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కావడానికి ఏడు నుంచి పది రోజుల సమయం పడుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం గమనించి రేషన్ కార్డ్ ఈ కేవైసీ గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దబ్బటి శేఖర్ ప్రకటన కోరారు.



## ఓటు హక్కు డిజిటలైజేషన్‌కు ప్రజల విశేష స్పందన

### - మణికొండ, నెక్నంపూర్‌లో ప్రత్యేక సహాయ శిబిరాలు

రాజేంద్రనగర్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఓటు హక్కు డిజిటలైజేషన్ ప్రక్రియకు మణికొండ, నెక్నంపూర్ డివిజన్ ప్రజలు విశేషంగా స్పందించారు. ఆగస్టు 3తో ముగియనున్న ఈ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోకుండా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం పంచవటి కాలనీ గ్రంథాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అలాగే షిర్డీ సాయి నగర్ శ్రీ చైతన్య కాలనీలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక సహాయ శిబిరాల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) స్థానిక నాయకులు అందే లక్ష్మణ్‌రావు, సుమనళిని, సంగం శ్రీకాంత్, జయరాం, తిరుపతి తదితరులు ఓటర్లకు వివరాలు తెలియజేస్తూ, కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను పరిశీలించి ఎన్యూమరేషన్ దరఖాస్తు ఫారాలు పూరించడం, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడంలో సంపూర్ణ సహకారం అందించారు. ప్రజలు చివరి తేదీకి ముందే తమ ఓటరు వివరాలను సరిచూసుకుని డిజిటలైజేషన్ పూర్తి చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆరమైసమ్మ ఆలయ జంక్షన్, బండ్లగూడ ఎక్స్‌రోడ్స్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి

రాజేంద్రనగర్, జులై 30 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరమైసమ్మ ఆలయ జంక్షన్ మరియు బండ్లగూడ ఎక్స్‌రోడ్స్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, పాదచారులు సురక్షితంగా రహదారులు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం అత్యవసరమని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ ప్రతిపాదనపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు కంప్యూటర్ల ధ్వంసం

మొయినాబాద్ మున్సిపాలిటీ జులై 30 (వార్తా వేదిక సూర్య)



చిల్కూర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ల ధ్వంసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు స్కూల్లోకి చొరబడి పాఠశాలలో ఉన్న కంప్యూటర్ పరికరాలను ధ్వంసం చేసిన ఘటన చిలుకూరులో ప్రభుత్వ పాఠశాలలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై గురువారం పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన నేపథ్యంలో మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు పాఠశాలను సందర్శించి, ధ్వంసం చేయబడిన కంప్యూటర్ల పరిస్థితిని పరిశీలించారు. ఘటన జరిగిన విధానంపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో ఇటువంటి దుర్ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ఆస్తులను రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు నిందితులను త్వరితగతిన జరిపి, నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## ఘనంగా శ్యామల శివ కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, జూలై 30(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ లోని ఘనంగా శ్యామల శివ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ నేతలు మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సంఘ నేతలు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి, వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 72
శుక్రవారం
31, జూలై 2026



## ప్రతి అర్హుడి ఓటు నమోదే లక్ష్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 30(వార్త వేదిక సూర్య)

ప్రతి అర్హుడి ఓటు నమోదే లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అధికారులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ధృవీకరిస్తున్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత సిబ్బంది పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే ఈ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు, మార్పులు, కొత్త నమోదుల కోసం ాג×= కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తప్పిపోయిన ఇద్దరు బాలికలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్. వెంకటేష్, జగన్ సురేష్

రాజేంద్రనగర్, జూలై 30 ( వార్త వేదిక సూర్య ) :




బాబుల్ రెడ్డి నగర్‌కు చెందిన ఇద్దరు బాలికలు అన్షు, ముస్కాన్ తప్పిపోయిన నేపథ్యంలో, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, జగన్ సురేష్ చొరవతో ఆర్జీఐ శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోలీసుల సమక్షంలో బాలికలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు.

ఈ సందర్భంగా, పిల్లల భద్రత విషయంలో తల్లి దండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వారి కదలికలపై శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా అనుకోని ఘటనలకు దారి తీసే అవకాశం ఉందని, పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతాయుతమైన పర్యవేక్షణ ప్రతి తల్లిదండ్రి కర్తవ్యమని పేర్కొన్నారు. పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సమాజం కలిసి పనిచేస్తే ఇలాంటి సంఘటనలను నివారించవచ్చని తెలిపారు.

## స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

### లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు

### డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )




డివైఎఫ్ఐ చిట్యాల మండల విస్తృతస్థాయి సమావేశం గురువారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని స్థానిక రంగారెడ్డి భవన్‌లో మండల అధ్యక్షులు పంది నరేష్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, చిట్యాల మండల పరిధిలో అనేక పరిశ్రమలు కొనసాగుతున్నప్పటికీ స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. స్థానిక ప్రజలు పరిశ్రమల వల్ల ఏర్పడుతున్న కాలుష్యాన్ని భరిస్తూ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, కానీ ఉపాధి అవకాశాల విషయంలో మాత్రం స్థానికులను తీవ్రంగా వివక్షకు గురిచేస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కోసం వెళ్లే స్థానిక నిరుద్యోగ యువతను చిన్నచూపు చూడడం, ఇతర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. పరిశ్రమలు స్థానిక ప్రజల సహకారంతోనే నడుస్తున్నందున స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం వారి సామాజిక బాధ్యత అని అన్నారు. వెంటనే స్థానిక పరిశ్రమల్లో అర్హత కలిగిన స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక నిరుద్యోగ యువతతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చిట్యాల మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షులు ఆరూరి ప్రణీత్, మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, గోలి సాయికిరణ్ సహాయ కార్యదర్శులు కోనేటి శివ గ్రామ శాఖ నాయకులు యశ్వంత్, రాంచరణ్, విగ్నేష్,లింగస్వామి,రాము, అరుణ్, బాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై జిల్లా యంత్రాంగం అలర్ట్

### రంగారెడ్డి కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచన

### లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలపై అధికారుల నిరంతర నిఘా

### అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



రంగారెడ్డి, జూలై 30 వార్త వేదిక సూర్య

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలకు అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, గురువారం ప్రకటించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల పరిసరాలను నిరంతరం పర్యవేక్షించాలని రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, నీటిపారుదల, వైద్యారోగ్య, అగ్నిమాపక శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నీట మునిగిన రహదారులను దాటే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, చెట్లు కూలే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వర్షాల కారణంగా వరదలు, రవాణా అంతరాయం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. అందిన సమాచారంపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, భారత వాతావరణ శాఖ జారీ చేసే సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు : 040-23237416, 9704958473

# యంగ్ ఇండియా పాఠశాలను జగదేవపూర్‌కు మంజూరు చేయాలి

### - యంగ్ ఇండియా పాఠశాల సాధన సమితి డిమాండ్

### - తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

జగదేవపూర్ మండలం, జూలై 30(వార్త వేదిక సూర్య

యంగ్ ఇండియా పాఠశాలను జగదేవపూర్ మండలంలో నిర్మించాలని యంగ్ ఇండియా పాఠశాల సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు . ఈ మేరకు గురువారం జగదేవపూర్ మండల తహసిల్దార్ నిర్మల కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనీ ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా పాఠశాలను నిర్మించడానికి నిర్ణయించిదన్నారు . అందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేశారని, దీనిని నియోజకవర్గంలో ఎక్కడ నిర్మించాలనే విషయం పై అధికారులు పలు ప్రాంతాలను సందర్శించి నివేదిక సమర్పించినట్లు తెలిసిందన్నారు. జగదేవ్ పూర్ గ్రామ సరిహద్దులోనీ పీర్లపల్లి గ్రామానికి చెందిన ఎండపల్లి యాదగిరిరెడ్డి విద్యాశాఖ (ప్రభుత్వ జూనియర్ కళాశాల) భవనం నిర్మాణానికి 41.28 ఎకరాల భూమిని దానంగా ఇవ్వడం జరిగిందని అట్టి స్థలం విద్యాశాఖ ఆధీనంలోనే ఉందని, కాబట్టి యంగ్ ఇండియా పాఠశాల ఇక్కడ నిర్మిస్తే భూమిని కాపాడుకోవడం తోపాటు మూడు జిల్లాల సరిహద్దులో వెనకబడి ఉన్న ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులకు, యువతకు మంచి విద్య అవకాశాలు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. జగదేవపూర్ మండలానికి యంగ్ ఇండియా పాఠశాల తీసుకురావడానికి యంగ్ ఇండియా సాధన సమితి ఆధ్వర్యంలో మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి అధికారులకు వినతి పత్రాలు సమర్పించి జగదేవ్ పూర్ లో యంగ్ ఇండియా పాఠశాల ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. యంగ్ ఇండియా పాఠశాలను సాధించడానికి వివిధ రూపాలలో నిరసన తెలియజేయడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు హేమ సురేష్ బాలమ్మ, ఓం ప్రకాష్, శ్రీనివాస్ గౌడ్, ఎల్లేష్, రాజు, పద్మారావు, జ్యోతి మహేష్, దీన రాజలింగం, రజిత పరుశు రాం, యంగ్ ఇండియా పాఠశాల సాధన సమితి సభ్యులు కృష్ణ, శ్రీధర్, నరసింహులు, సురేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాంపల్లి మండలంలో BJYM ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ సంతకాల సేకరణ

### -- ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి: దీజీవీ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ కుమార్



నాంపల్లి జూలై 30(వార్తా వేదిక సూర్య):

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రంలో "ఫీజుల బకాయి - బిజెపి లడాయి" అనే పిలుపుతో నాంపల్లి మండల వ్యాప్తంగా బిజెవైఎమ్ (దీజీవీ) శ్రేణులు విద్యా రంగ సమస్యలపై సమరశంఖం పూరించాయి. దీజీవీ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ జూనియర్ కళాశాల, మరియు కస్తూరిబా గాంధీ (ఖ+దీఎ) జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దీజీవీ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ కుమార్ పాల్గొని విద్యార్థులతో కలసి మాట్లాడారు. ముఖ్య అతిథి కంబాలపల్లి సతీష్ కుమార్ వ్యాఖ్యలు రాష్ట్రంలో విద్యాసంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన దాదాపు రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు బలహీన వర్గాల విద్యార్థుల చదువును, వారి భవిష్యత్తును ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఫీజులు రాకపోవడంతో కోర్సులు పూర్తయిన విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీనివల్ల పైచదువులకు, ఉద్యోగ అవకాశాలకు విద్యార్థులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే విద్యార్థి లోకంతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బకాయిలు చెల్లించకపోతే ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను, మంత్రులను నియోజకవర్గాల్లో తిరగనివ్వమని, వారి ఇళ్లను ముట్టడిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎమ్ ముఖ్య నాయకులు పబ్బు వంశీ, శివ గౌడ్, మేకల శ్రీకాంత్, చింతల శంకర్, నాంపల్లి శంకర్, జక్కుల శివ, నాంపల్లి శివ, శివాజీ, కామిశెట్టి శివ, భాస్కర్, సిలివేరు నాగరాజు, పేర్ల గణేష్, సీతారాం, ధరమ్ సింగ్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హ్యాపీ హోమ్స్ లో ఘనంగా గోరింటాకు పండుగ



నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ పట్టణ శివారులోని హ్యాపీ హోమ్స్ లో గురు వారం మహిళలు గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. ఏ శుభకార్యం జరిగినా గోరింటాకు ను పెట్టుకోకుండా మహిళలు శుభకార్యాలు మొదలు పెట్టరని అన్నారు. గోరింటాకు వల్ల ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని, గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని చెప్పారు. అందరం కలిసికట్టుగా ఉండి గోరింటాకు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు మానసికంగా ఎంతో ఊరట కలుగుతుందని చెప్పారు. ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుందని, అదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పద్మానాయక్, సుజాత, వసుందర, సరిత, పద్మ, శ్రీలత,, జ్యోతి, సీత, మంగ, రమ, శ్రీలత, శారద, సునంద, మంజుల, అరుణ, నాగమణి, మేఘన, అనూష, రుక్మిణి,శ్వేత, మల్లి,వరలక్ష్మి, వాణి, భవాని, ఇందిరా, కరుణ పాల్గొన్నారు.



# నల్లగొండ



## నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )

ఎల్ నినో కారణంగా జిల్లాలో 40% తక్కువ వర్షపాతం నమోదైన దృష్ట్యా రైతులు ఈ వ్యవసాయ సీజన్ లో కంది, పెసర, సజ్జలు, జొన్నలు వంటి ఆరుతడి పంటలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, దీంతో రైతులకు మేలు కలుగుతుందని,మంచి ఆదాయం వస్తోందని చెప్పారు. అందువల్ల జిల్లాలోని రైతులందరూ ఈ వ్యవసాయ సీజన్లో అరుతడి పంటలు, కూరగాయల పంటల సాగుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నిడమనూరు మండలం, బంకాపురం గ్రామంలో కంది పంట సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కంది పంట సాగు వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో కంది సాగు చేశారని ? పంట వయస్సు ఎంత అని? నల్లరేగడి భూమిలో పంట పరిస్థితి ఎలా ఉందని? ప్రశ్నించారు. దీనికి రైతులు సమాధానమిస్తూ రెండు నెలల క్రితం 15 ఎకరాల్లో కంది సాగు చేశామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాఫుతు ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణంవర్షపాతం కంటే 40 శాతం తక్కువగా నమోదైందని, ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్ మాత్రమే ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తప్పనిసరిగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలు 90 రోజుల వ్యవధిలో చేతికి వస్తాయని, తక్కువ నీటితో మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఒకవేళ భవిష్యత్తులో నీటి లభ్యత మెరుగుపడితే పరిస్థితులకు అనుగుణంగా ఇతర పంటల సాగును ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం వివిధ రకాల పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ఇస్తున్నది, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కంది, పెసర వంటి పంటలను ఎక్కువగా సాగు చేస్తే రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. అలాగే పండ్ల తోటలు, కూరగాయల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు.

పంటల్లో కలుపు మొక్కలు పెరిగిన వెంటనే శాస్త్రీయ పద్ధతుల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు అవసరైతే

రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి కలుపు నివారణ, పంటల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రైతులతో మాట్లాడిన సందర్భంగా యాప్ వినియోగంపై ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఆరుతడి పంటలు సాగు చేస్తామని చెప్పారు. ఆరుతడి పంటలకు సంబంధించి జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజూ సమీక్షించి నివేదిక సమర్పించాలని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి .శేఖర్,ఏ డి ఏ సరిత, ఏ ఈ ఓ మున్నికృష్ణ, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈలు నిషిత, క్రాంతి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, సర్పంచ్ చిన్న వెంకటేశం, వ్యవసాయ అధికారులు, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వచ్చే సంక్రాంతి నాటికి పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, అనుముల మండలం, యాచారం గ్రామంలో 39 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ పనులను పరిశీలించారు. నిర్మాణ యంత్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్, ప్రాసెసింగ్ విభాగాలు, పార్కింగ్, ప్రధాన ప్రవేశ ద్వారం తదితర అంశాలను పరిశీలిస్తూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సమస్య లేకుండా ఈ ప్రాసెసింగ్ యూనిట్ కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. అందువల్ల రైతులకు ఈ పరిశ్రమ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పంట కోసిన వెంటనే సమీపంలోనే ప్రాసెసింగ్ సౌకర్యం అందుబాటులో ఉండడం వల్ల రైతులకు రవాణా వ్యయం తగ్గడమే కాకుండా, పంట నాణ్యతను కాపాడుతూ మంచి ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు.

నిర్మాణ పనులు వేగవంతం చేసి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా ?, ప్రస్తుతం ఏయే పనులు కొనసాగుతున్నాయి? ప్రాసెసింగ్ యూనిట్, పార్కింగ్ స్థలం, ప్రధాన ప్రవేశ మార్గం, ఇతర మౌలిక వసతుల పనులు ఏ దశలో ఉన్నాయనే విషయాలను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

పతంజలి యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ మిల్లుకు అవసరమైన యంత్రాలలో సుమారు 90 శాతం ఇప్పటికే సైట్‌కు చేరుకున్నాయని, సివిల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

అలాగే హైటెన్షన్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయని, మిగిలిన యంత్రాల ఏర్పాటు, అంతర్గత అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి నాటికి పరిశ్రమను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, రైతులకు త్వరితగతిన సేవలు అందించే విధంగా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, పంట కొనుగోలు విధానం, ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా లభించే సౌకర్యాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి టి. శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, శాస్త్రవేత్త రాములమ్మ,పతంజలి ప్రతినిధులు సంగని కుమార్,బి యాదగిరి,బొబ్బిలి వినాయక, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# నాగర్‌కర్నూల్



## హమాలీలు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి : సీఐటీయూ

**నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )**

ప్రభుత్వ రంగ సంస్థల లో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న చేసే అమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎఫ్సిఐ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఎఫ్సిఐ, సివిల్ సప్లై, బేవరేజస్, ఎలక్ట్రిసిటీ స్టోర్, మార్కెట్ యార్డ్ తదితర శాఖలలో ఎగుమతి దిగుమతి పనులు పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మేనేఫెస్టోలో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వమే వ్యక్తిగత ఇన్సూరెన్స్ చేయించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికుడు పని ప్రదేశంలో చనిపోతే 25 లక్షల ఇవ్వాలని మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇవ్వాలని ఈ ప్రభుత్వం పైన అనేకసార్లు ఆందోళన పోరాటాలు నిర్వహించిన అమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు ఇప్పటికే ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేబర్ కార్డు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ మండల జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు సెప్టెంబర్ లో చలో అసెంబ్లీ హైదరాబాద్ నిర్వహించాలని కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ఎఫ్సిఐ హమాలి వర్కర్స్ యూనియన్ నల్గొండ బిఎస్సి గోడౌన్ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న, కార్యదర్శి పాలకూరి సైదులు,కోశాధికారి నకిరేకంటి సత్తయ్య, సభ్యులు రాములు సతీష్, వెంకన్న, రాంబాబు, రవి, ప్రభాకర్‌పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం చేసిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ బ్యూరో, జులై 30 (వార్తా వేదిక సూర్య )**




నల్గొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఎ.ఎస్.ఐ. ఎన్. ప్రభాకర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. హిదాయత్ అలీలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి, పుష్పగుచ్చాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు అంకితమైన గొప్ప బాధ్యత అని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన ఈ అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవిస్తూ సమాజానికి తమ అనుభవాలను పంచుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖతో వారి అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, శాఖ తరఫున వారికి అవసరమైన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పీ రమేష్, ఏ. ఓ శివ ప్రసాద్, ఆర్.ఐ సంతోష్,ఆర్.ఎస్.ఐ జంగయ్య, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ పట్టణంలోని 116వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. 116వ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో మాట్లాడిన కలెక్టర్, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ఎంత మేర పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. 116వ పోలింగ్ కేంద్ర పరిధిలో మొత్తం 1,276 మంది ఓటర్లు ఉండగా, వారిలో 99.25 శాతం మంది వివరాలను ఇప్పటికే డిజిటలైజేషన్ చేసినట్లు బీఎల్ఓ తెలిపారు. మిగిలిన కొద్దిమంది ఓటర్ల వివరాలను కూడా మరో రెండు రోజుల్లో పూర్తిచేస్తామని కలెక్టర్‌కు ఆమె వివరించారు. అనంతరం నాగర్ కర్నూల్ నియోజకవర్గం మొత్తం డిజిటలైజేషన్ పురోగతిపై ఆర్డీఓ అర్చన తో కలెక్టర్ ఆరా తీశారు. నియోజకవర్గంలోని 270 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,40,571 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,39,563 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, దీంతో 99.59 శాతం ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.

ఇంకా మిగిలి ఉన్న 1,008 మంది ఓటర్ల వివరాలను ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ధ్రువీకరించి, అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఆర్డీఓ వెల్లడించారు. తాడూరు, నాగర్ కర్నూల్ రూరల్ మండలాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను ఇప్పటికే వంద శాతం పూర్తిచేసినట్లు కూడా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు కావాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి, డీటీ కిరణ్ కుమార్, బూత్ లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలను నివారించండి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్‌కర్నూల్ జిల్లాలో నెలకొంటున్న ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి పంట సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతులకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని, గ్రామస్థాయిలో ప్రతి రైతుకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగు చేస్తే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నాగర్‌కర్నూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వ్యవసాయం, గ్రామాభివృద్ధి, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీల ఆర్థిక నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

ఈ మండల స్థాయి సర్వసర సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదుకాకపోవడంతో పాటు రానున్న రోజుల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు.

ఈ పరిస్థితుల్లో రైతులు సంప్రదాయంగా సాగు చేసే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.



ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం, విత్తనాల పంపిణీ వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సమయానికి సరైన నిర్ణయం తీసుకుంటే నష్టాలను నివారించడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకునే అవకాశం ఉంటుందని, జిల్లాలోని ప్రాజెక్టుల్లో ఇంకా ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, శ్రీశైలం జలాశయానికి కూడా పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో జరగడం లేదని కలెక్టర్ వివరించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున భవిష్యత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ సభలు, రైతు సమావేశాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సర్పంచులు, అధికారులకు సూచించారు.

కూరగాయల సాగు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఇతర స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించాలని, ఇవి తక్కువ నీటితో మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు.

భూగర్భ జలాలను విచక్షణారహితంగా వినియోగిస్తే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అందువల్ల భూగర్భ జలాలపై ఆధారపడి అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించడమే ప్రస్తుతం అత్యవసరమని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రీచార్జ్ నిర్మాణాలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ నిర్మాణాల వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలో రైతులకు వివరించాలని, అవసరమైతే మత్స్యశాఖతో సమన్వయం చేసుకుని నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఆర్థిక క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లోని తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే స్పందించే విధంగా గ్రామ పాలన ఉండాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని, గ్రామ సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఆరోగ్యం విద్య ఉపాధి వంటి అంశాలపై సర్పంచులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఈ మండల స్థాయి సర్వసభ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ అర్చన, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంఈఓ కురుమయ్య, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటివి

### ఆగస్టు 1 నుంచి 7 తారీఖు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ

**నాగర్ కర్నూల్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే కృష్ణ మాట్లాడుతూ గర్భవతి ప్రసవించిన వెంటనే బిడ్డకు తల్లిపాలు త్రాగించాలని, తేనె, చక్కెర లాంటివి తాగించరాదని గర్భవతులకు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రసవానికి ముందే గృహ సందర్శన ద్వారా తెలియజేయాలని పర్యవేక్షకులకు తెలియజేశారు. తల్లిపాల వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. నీళ్ల విరేచనాలు, న్యూమోనియా, అలర్జీ, ఊబకాయం రాకుండా కాపాడతాయని, తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని, బిడ్డలు భద్రతాభావం పెరుగుతుందని తెలియజేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి భవిష్యత్తులో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించబడతాయి. మధుమేహము, అధిక బరువు బారిన పడకుండా నివారించగలుగుతాయి. గ్రామాలలో పట్టణ వార్డులలో అంగన్వాడి టీచర్లతో కలిసి ఆగస్టు నెలలో వారం రోజులు విస్తృత



అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి విషయం సిబ్బందికి డిఎంహెచ్ఓ గారు సూచించారు. గర్భవతి ప్రసించిన తర్వాత క్షేత్ర సాయి సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఆరువారాల వరకు గృహ సందర్శన తల్లి బిడ్డలలో ఏమైనా ప్రమాదకర లక్షణాలు ఉన్నాయా పరిశీలించి అడిగి తెలుసుకోవాలన్నారు.

బిడ్డకు బిడ్డ ఎడమ కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన ఇంజక్షన్ అంతరా, కాపర్ టీ, నోటి మాత్రల ఉపయోగం గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి గర్భవతికి తప్పనిసరిగా రక్త పరీక్ష నిర్వహించి తల సేమియా, సికిల్ సెల్ అనీమియా వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, ఏపీవో కోట్ర నిరంజన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.



## కొప్పునూరు గ్రామ పంచాయతీలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం జరిపిన ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి

**కొల్లాపూర్ జులై 30 ( వార్తా వేదిక సూర్య ) :**

ఈ కార్యక్రమంలో కొప్పునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద చిన్నారెడ్డి . చక్రధర్ రెడ్డి . మేడిపల్లి ఇంద్రసేన రెడ్డి . కేశిరెడ్డి శ్రీను రెడ్డి . తగరం కాన్షిరాం .కత్తి నారాయణ . గ్రామ ప్రజలు. గ్రామ పంచాయతీ సిబ్బంది. మరియు చిన్నంబావి మండల గిర్దావర్ కురుమూర్తి . ఊా రాములమ్మ .పోలీస్ సిబ్బంది మరియు జూపల్లి యువసేన నాయకుడు కత్తి జానీ పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ సమీక్ష

**వనపర్తి జులై 30( వార్తా వేదిక సూర్య ) :**



వనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై వివిధ శాఖలపై సమీక్ష జరిపారు. గ్రామాల్లోని సమస్యలను సర్పంచ్లు సభ దృష్టికి తెచ్చారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పశువైద్య వ్యాక్సిన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్--2026లో ప్రతి పాఠశాల తప్పనిసరిగా పాల్గొనాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి

**నాగర్ కర్నూల్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, గురుకుల విద్యాలయాలు, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలు, సమస్యలను విశ్లేషించి పరిష్కార మార్గాలను కనుగొనే సామర్థ్యం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పరిశోధనాత్మక దృక్పథం, శాస్త్రీయ చింతన, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన, సామాజిక బాధ్యత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందుతాయని డిఇఓ తెలిపారు. పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, స్థానిక సమస్యలను గుర్తించి వాటికి శాస్త్రీయ పరిష్కారాలను అన్వేషించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, ఈ ఏడాది జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్‌కు "స్థిరత్వం కోసం విజ్ఞానం మరియు ఆవిష్కరణ అనే ప్రధాన అంశాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రధాన అంశాన్ని ఐదు ఉపాంశాలుగా విభజించినట్లు వివరించారు. వాటిలో వ్యర్థాల నిర్వహణ (=5), శక్తి (జు4), నీటి సంరక్షణ, ఆహారం--వ్యవసాయం--ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధి కోసం భారతీయ సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థల అన్వయం (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా వినూత్న ప్రాజెక్టులను రూపొందించవచ్చని ఆయన సూచించారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి, ఎన్‌సీఎస్‌సీ సూచించిన ఉపాంశాల్లో ఒక అంశాన్ని ఎంచుకొని ప్రాజెక్టు రూపకల్పన చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిశీలించి, శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసి, వినూత్న పరిష్కారాలను సూచించే విధంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ ప్రాజెక్టుల నాణ్యత పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఒక ప్రాజెక్టును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

విద్యార్థుల వివరాలు, ప్రాజెక్టు వివరాలను ష్ట్రిజూం://అ-ఎంఎ.అఅ/ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని డిఇఓ తెలిపారు.

ఆన్‌లైన్ నమోదు చేసుకోవడానికి ఆగస్టు 15 చివరి తేదీ అని, ఆ తేదీలోపు కేవలం విద్యార్థులు మరియు ప్రాజెక్టు వివరాల నమోదును మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, ప్రాజెక్టును పూర్తి చేసి సమర్పించడానికి అనంతరం ఒకటి నుంచి రెండు నెలల సమయం ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి ప్రాజెక్టుల ఎంపిక, పోటీలు సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు.

రిజిస్ట్రేషన్ సమయంలో విద్యార్థి తాజా ఫోటోతో పాటు జనన ధ్రువీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా అప్లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాజెక్టు గైడ్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులు రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికయ్యేలా సమిష్టిగా కృషి చేయాలని ఏ. రమేష్ కుమార్ కోరారు. ఆన్‌లైన్ నమోదు లేదా ఇతర సాంకేతిక అంశాలపై సందేహాలు ఉన్న పాఠశాలలు జిల్లా సైన్స్ అధికారి టి. రాజశేఖర్ రావు (6302538858) లేదా జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్, జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్ చాంద్ పాషా (91008 76190)లను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల ప్రతిభను జాతీయ స్థాయిలో చాటే విధంగా ప్రణాళికాబద్ధంగా పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## హజ్ యాత్రకు 19 మంది ఎంపిక

### జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్

**నాగర్ కర్నూల్ రూరల్ జులై 30 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 19 మంది 2027 హజ్ యాత్రకు ఎంపికైనట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు.గురువారం హైదరాబాద్ లోని స్టేట్ వక్ఫ్ బోర్డు కార్యాలయంలోని స్టేట్ హజ్ సొసైటీ భవనంలో లక్కీ డ్రా ద్వారా ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి 04 గురు, కల్వకుర్తి నుంచి 11 మంది అచ్చంపేట నుంచి నలుగురు చొప్పున మతం 19 మంది పవిత్ర హజ్ యాత్రకు ఎంపిక కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హజ్ యాత్రకు ఎంపికైన వారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించి తదుపరి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే విధంగా కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా హజ్ సొసైటీ సభ్యులు 2027 పవిత్ర హజ్ యాత్రకు ఎంపికైన వారిని అభినందించారు.

## ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో సీతాఫల ఈ-వేలం...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ జిల్లా ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో సీతాఫల సేకరణ హక్కుల ఈ-వేలం ఆగస్టు 12, 2026న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో మహబూబ్‌నగర్ రేంజ్ పరిధిలో సేకరించే సీతాఫలం, నవాబుపేట మండల పరిధిలోని సేకరణ హక్కులు, అలాగే మహమ్మదాబాద్ రేంజ్ పరిధిలోని 2026 సంవత్సరానికి సంబంధించిన సీతాఫల సేకరణ హక్కులను వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000 డిపాజిట్ చెల్లించి, నిర్ణీత సమయంలో హాజరై ఈ-వేలం ప్రక్రియలో పాల్గొనాలని అధికారులు సూచించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మహబూబ్‌నగర్ జిల్లా ఆబ్కారీ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## సోను సూద్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం -- ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):**

ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోను సూద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సత్యమ్మన్న చౌరస్తా వద్ద ఓల్డ్ ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో సోను సూద్ ఫౌండేషన్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సోను సూద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి సన్మానించారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 72
శుక్రవారం
31, జులై 2026

# డ్రగ్స్ నిర్మూలనకు అందరి భాగస్వామ్యం అవసరం





జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):
జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి. జానకితో కలిసి పాలమూరు యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రతినిధులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన నార్కోటిక్స్ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, హాస్టళ్లలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. తరగతి గదులు, హాస్టల్ ప్రవేశ ద్వారాలు, సమావేశ ప్రాంగణాలు, పరిపాలనా భవనాలు, తల్లిదండ్రులు వచ్చే ప్రాంతాల్లో పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పోస్టర్ నమూనాను మూడు రోజుల్లో అందజేస్తామని, అన్ని విద్యాసంస్థలు అమలు చేయాలని తెలిపారు. విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగ లక్షణాలను గుర్తించేలా అధ్యాపకులు, వార్డెన్లు, భద్రతా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే హాస్టళ్లలోకి తీసుకువచ్చే బ్యాగులను తనిఖీ చేయడంతో పాటు, రాత్రివేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. మద్యం సేవించడం చాలా సందర్భాల్లో మాదకద్రవ్యాల వినియోగానికి తొలి మెట్టుగా మారుతుందని, అందువల్ల మద్యం వినియోగాన్ని కూడా నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం అందితే సంబంధిత వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే యువతను మళ్లీ సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, మహబూబ్‌నగర్‌ను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి డి. ఇందిర మాట్లాడుతూ, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమలు చేస్తున్న డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ పథకం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగించినట్లు గుర్తించిన విద్యార్థులపై శిక్షాత్మక చర్యల కంటే ముందుగా కౌన్సెలింగ్, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం, అవసరమైతే డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించడం వంటి పునరావాస చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రతినిధులు, పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తాం

శాస్త్రీయ కమిటీతో తేదీల ఖరారు..

సీఎం ముందుకు ప్రతిపాదన: మంత్రి వాకిటి శ్రీహరి...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. ఇందుకోసం శాస్త్రీయ ఆధారాలతో తేదీలను నిర్ధారించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గురువారం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి పండుగ సాయన్న జీవిత చరిత్ర రచయితలు ఇందిరమ్మ, మాజీ జెడ్పీటీసీ బెక్కం జనార్దన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్, పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, సాయన్న వారసులు నర్సింలు, చెన్నయ్య, శ్రీనివాస్ తదితరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పండుగ సాయన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు చేరవేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. జయంతి, వర్ధంతి తేదీలపై ఉన్న సందిగ్ధతను తొలగించేందుకు శాస్త్రీయ ఆధారాలతో కమిటీని ఏర్పాటు చేసి, సమావేశానికి హాజరైన నాయకులందరినీ సభ్యులుగా నియమిస్తామని వెల్లడించారు. కమిటీ నివేదిక అందిన వెంటనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అధికారికంగా తేదీలను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని పండుగ సాయన్న అభిమానులు, బహుజన సంఘాల ప్రతినిధులు స్వాగతిస్తూ, సాయన్న చరిత్రను భావితరాలకు చేరవేయడంలో ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు.



## ప్రతి 45 రోజులకు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలు తప్పనిసరి: జడ్పీ సీఈఓ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య)
జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్‌లలో ప్రతి 45 రోజులకు ఒకసారి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈఓ) వెంకట్ రెడ్డి ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు జారీ చేసిన సూచనల్లో, పంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం నిర్వహించే ఈ సమావేశాలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

సమావేశాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా నిర్వహించబడేలా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అజెండాలోని అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేసి, ఆమోదించిన తీర్మానాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీఓలు) సమావేశాల నిర్వహణకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని సూచించిన సీఈఓ వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను కోరారు.

## భారీ వర్షాలు: కలెక్టరేట్‌లో 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సహాయం అంది ంచేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. వర్షాలు, వరదల కారణంగా జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 08542-241165 నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని ఆమె సూచించారు.

ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారాన్ని స్వీకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటారని కలెక్టర్ వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు, వరదల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా ఆలస్యం చేయకుండా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.

# ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని వినతి...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):
దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్‌లో నిర్వహించిన ధర్నా అనంతరం మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలని, దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని వారు కోరారు. అలాగే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు, వారి సొసైటీలకు ప్రభుత్వ స్థలాల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర మంత్రులు, ఎంపీలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె. రమాదేవి, పద్మనాభరావు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి : జిల్లా ఎస్పీ




మేరా యువ భారత్--నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్,పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి. జానకి...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):
యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యపరిచి, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరా యువ భారత్ -- నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డి. జానకి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సే నో టూ డ్రగ్స్ -- ఎస్ టూ లైఫ్ నినాదంతో చేపట్టిన ఈ ప్రచారం ద్వారా యువతలో మత్తు పదార్థాలపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జానపద గీతాలు, నృత్యం, నుక్కడ్ నాటక్/మైమ్, పెయింటింగ్, డిబేట్ ఒ ఎలోక్యూషన్, షార్ట్ ఫిల్మ్/రీల్స్, స్లోగన్ రచన, స్లామ్ పోయెట్రీ తదితర మొత్తం ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలని ఎస్పీ డి. జానకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువజన అధికారి తోటా నాయక్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అనిల్ కుమార్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ విజయవంతం చేయాలి: కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 30 (వార్త వేదిక సూర్య ):
బీసీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్‌ను బీసీ, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి శ్రీనివాస్ ముదిరాజ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీలను ఏకం చేసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఏడాది వివిధ రాష్ట్రాల్లో జాతీయ ఓబీసీ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగ్‌పూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్‌సర్, గోవా నగరాల్లో సభలు నిర్వహించామని, ఈ ఏడాది బెంగళూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ ఓబీసీ మహాసభలో దేశవ్యాప్తంగా బీసీ కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా, జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు వంటి ప్రధాన డిమాండ్లపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు.

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా బిల్లు, డీలిమిటేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. బీసీల జనాభా లెక్కలు తీసి వారి వాటాను నిర్ణయించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసురి జ్ఞానేశ్వర్, మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్ మధు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే జీఎంఆర్

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 30 (వార్తా వేదిక సూర్య):




చిన్నచింతకుంట మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ప్రజా సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని, సర్పంచులతో సమన్వయం పెంచి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు, విద్యుత్, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ, రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

## మిడ్జిల్‌లో ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....

బూత్ కేంద్రాలను సందర్శించి పురోగతిని సమీక్షించిన జాయింట్ కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 30 (వార్త వేదిక సూర్య ):



మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ నమోదు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ గుర ువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిడ్జిల్ ఎమ్మార్వోతో కలిసి మండలంలోని పలు బూత్ కేంద్రాలను సందర్శించి నమోదు కార్యక్రమం పురోగతిని పరిశీలించారు.

బీఎల్ఓలు, జీపీఓలతో సమావేశమైన జాయింట్ కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన ఓటర్ నమోదు, పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులు, ఇంటింటి ఎనిమరేషన్ పనులపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమో దు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఇంటింటికీ వెళ్లి ఎనిమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా, వేగవంతంగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో ప్రజలు కూడా సహకరించాలని, అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# యాదగిరిగుట్ట సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

**యాదగిరిగుట్ట జులై 30 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ యాదగిరిగుట్ట సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి, కార్యాలయ నిర్వహణ, పరిపాలనా విధానాలు, నేరాల నమోదు, దర్యాప్తు పురోగతి, వివిధ రిజిస్టర్లు మరియు ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా యాదగిరిగుట్ట సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి, రాజాపేట, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ల, స్టేషన్ హౌస్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, బీట్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీ, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల నివారణ తదితర అంశాలపై సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ స్టేషన్ ప్రజలకు నమ్మకమైన సేవా కేంద్రంగా ఉండాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ అనంతరం కార్యాలయ నిర్వహణపై పలు సూచనలు చేస్తూ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి శాఖా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జోన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, యాదగిరిగుట్ట సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి, రాజాపేట, మోటకొండూరు, గుండాల పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులు మరియు సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# మహిళలు, చిన్నారుల భద్రత పై అవగాహన సదస్సు

**భాస్కర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్**

**యాదగిరిగుట్ట జులై 30 (వార్త వేదిక సూర్య) :** మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సులో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ పాల్గొని మహిళల భద్రత కోసం పలు సూచనలు చేయడం జరిగింది. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి. ఒంటరిగా ప్రయాణించే సమయంలో మీ ప్రయాణ వివరాలను కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోండి. రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాలను వీలైనంత వరకు నివారించండి. స్వీయ రక్షణ ( సెల్ఫ్ డిఫెన్స్) పద్ధతులను నేర్చుకోండి. అత్యవసర ఫోన్ నంబర్లను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోండి.

వేధింపులు, హింస లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించండి. వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దు. చిన్నారుల భద్రత కోసం సూచనలు మంచి స్పర్శ (గుడ్ టచ్ ), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్ ) గురించి చిన్నారులకు అవగాహన కల్పించండి.

ఏదైనా అసౌకర్యం లేదా భయం కలిగితే వెంటనే తల్లిదండ్రులు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పాలని ప్రోత్సహించండి. అపరిచితులతో వెళ్లకూడదని, వారి నుండి బహుమతులు లేదా ఆహారం తీసుకోకూడదని నేర్పించండి. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించి, సైబర్ భద్రతపై అవగాహన కల్పించండి. అత్యవసర పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలో వారికి తెలియజేయండి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సై లు యాదయ్య , ఇంద్రా రెడ్డి మరియు సిబ్బంది తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ కు చెందిన ఆరె జహంగీర్ ఇటీవల అకాల మృతి చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం . మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జహంగీర్ చిన్న వయస్సు లోనే అకాల మృతి చెందడం అంత్యంత బాధకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జహంగీర్ కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు .ఆకుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వెంకన్న భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లేపల్లి శ్రావణ్, ఇక్కిరి నాగరాజు, బోయిని యాకు, ప్రవీణ్, గోపి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..





# యాదాద్రి భువనగిరి

## కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ సైబర్ భద్రత అంశాలపై అవగాహన

**మందోళ్ల గూడెం ఉపసర్పంచ్ ఉపసర్పంచ్ ల ఫోరేం**
**యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డా సుర్కంటి శ్రీధర్ రెడ్డి**
**అసోసియేట్ ప్రొఫెసర్ శ్రేయాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తట్టియన్నారం గ్రామం, బండ్లగూడ, నాగోల్**





**చౌటుప్పల్ జులై 30 వార్తా వేదిక సూర్య**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థుల కు జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎన్నుకోవాలని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని భావితరాల కోసం ప్రపంచంతో పోటీ పడుతున్న టెక్నాలజీని స్కూల్ దశనించే నేర్చుకోవాలని మందులగూడెం ఉపసర్పంచ్ సుర్కంటి శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు పాఠశాల తరఫున మా విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, మరియు సైబర్ భద్రత అంశాలపై అత్యంత ప్రయోజనకరమైన అవగాహన కార్యక్రమాన్న విద్యార్థులకు నిర్వహించారు. మీరు అందించిన ప్రసంగం విద్యార్థులకు అత్యంత ఆసక్తికరంగా, విజ్ఞానవంతంగా, ప్రేరణాత్మకంగా నిలిచింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల ప్రాముఖ్యత, వాటి వాస్తవ జీవిత వినియోగాలు, భవిష్యత్తులో వాటి అవసరం, అలాగే డిజిటల్ ప్రపంచంలో సైబర్ భద్రత యొక్క కీలక పాత్రను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా మీరు వివరించడం అభినందనీయం. మీ విలువైన మార్గదర్శకత్వం విద్యార్థుల్లో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించే స్ఫూర్తిని కలిగించింది. మా విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, మీ అనుభవాన్ని, నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని వారితో పంచుకోవడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం. మీ సేవలు విద్యార్థుల విద్యా ప్రగతికి చిరస్మరణీయమైన స్ఫూర్తిగా నిలుస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. మరోసారి మీ అమూల్యమైన సహకారానికి, విద్యార్థులకు అందించిన ప్రోత్సాహానికి విద్యాభివృద్ధికి చేసిన విశేష కృషికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, వృత్తిపరంగా మరిన్ని ఉన్నత విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాము. మీకు మీ శ్రేయాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఉపాధ్యాయులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులుగా వెల్లంకి మురళి




**వలిగొండ : జులై 30 ( వార్తా వేదిక సూర్య )**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వలిగొండ మండల అధ్యక్షులుగా వెల్లంకి మురళిని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ నియమించారు. గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారుడి కి 250 గజాల స్థలం, నెలకు 30 వేల పెన్షన్, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# సిపిఐకి పిఎసిఎస్ డైరెక్టర్ పదవి కేటాయించిన ఎమ్మెల్యే కుంభం కు కృతజ్ఞతలు

**సలిగంజి వీరస్వామి మండల కార్యదర్శి**

**వలిగొండ: జూలై 30 ( వార్తావేదిక సూర్య )** వలిగొండ మండల పరిధిలోని అరూర్ పీఏసీఎస్ సెంటర్ డైరెక్టర్ పదవిని సీపీఐ వలిగొండ మండల శాఖకు కేటాయించాలని పార్టీ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి డైరెక్టర్ పదవిని కేటాయించేందుకు అంగీకరించడంతో సీపీఐ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఎలగందుల అంజయ్య, పులిపలుపుల మల్లేశం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పనక బండ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కోరారు. గురువారం ఆ గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె అలివేలు, ఉపసర్పంచ్ రాదరపు మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ రాంపాక రవి, స్థానికులు అప్పం జలంధర్, వడ్డేమాన్ విజయ, లోతుకుంట శివ, రాజు, శ్రీశైలం, లలిత, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగివున్న కారును వెనుక నుంచి ఢీకొన్న టాటా ఏసీ

**నలుగురికి గాయాలు**
**ఎదురుగా వచ్చిన బస్సును తప్పించబోయి ప్రమాదం**
**తప్పిన పెను ప్రమాదం..**
**సురక్షితంగా బయటపడ్డ కారు ప్రయాణికులు**

**మోటకొండూరు, జులై 30 (వార్త వేధిక సూర్య):-** మండల పరిధిలోని కాటేపల్లి - ముత్తిరెడ్డిగూడెం గ్రామాల మధ్య గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు కారులో సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో జరిగే ఒక శుభకార్యానికి వెళ్తున్నారు. మార్గమధ్యలో కాటేపల్లి - ముత్తిరెడ్డిగూడెం మధ్య రోడ్డు పక్కన కారును ఆపారు. అదే సమయంలో రాయగిరి వైపు నుండి మోత్కూరు వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆత్మకూరు మండలానికి చెందిన టాటా ఏసీ వాహనం ఆగివున్న కారును సమీపించింది. సరిగ్గా అదే సమయానికి ఎదురుగా (కుడివైపు నుండి) వేగంగా ఒక బస్సు రావడంతో.. బస్సును ఢీకొట్టకుండా తప్పించే క్రమంలో టాటా ఏసీ డ్రైవర్ వాహనాన్ని ఎడమవైపునకు తిప్పాడు. దీంతో అదుపుతప్పిన టాటా ఏసీ రోడ్డు పక్కన ఆగివున్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏసీ వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. టాటా ఏసీ అద్దాలు ముందు భాగంలో పూర్తిగా ధ్వంసమయ్యాయి. కార్ కూడా వెనుక భాగంలో డ్యామేజ్ అయింది. గమనించిన స్థానికులు వెంటనే గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక వివరాలు సేకరించి, దర్యాప్తు చేపట్టారు.



# చాడలో మొక్కల పంపిణీ

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-** చాడ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఇంటింటికీ హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, వార్డు సభ్యులు ఈర్ల మైసయ్య మాట్లాడుతూ.. పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి మొక్కలు అందిస్తున్నామని, వీటిని ఇంటి ఆవరణలో నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 న " జైల్ భరో " కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**భువనగిరి టౌన్ జూలై 30,(వార్త వేదిక సూర్య ):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జైల్ భరో ' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని " సదస్సు" నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (జ×ుఖ), అఖిల భారత కిసాన్ సభ (ూ×ఖూ), మరియు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ూ×ూఔఖ) సంయుక్తంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న దేశవ్యాప్త నిరసనలను చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు. ప్రధానంగా కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మికుల, కర్షకుల వ్యవసాయ కూలీల జీవనం మీద, వారి హక్కుల మీద దాడి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పరిశ్రమ అధిపతులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచిందని, చట్టాలలో అనేక మార్పులు తెచ్చిందని దీనిని కార్మికులంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నెలకు రూ. 26,000 కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రసాదం విష్ణు, సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి పాల్గొని మాట్లాగ ప్రజా సంఘాల నాయకులు గూడూరు రామ్ రెడ్డి, కలకొండ బాబు, కొట రమేష్, జంగారెడ్డి, జయమ్మ , జనార్దన్ రెడ్డి, శంకర్, స్వామి, ఇస్త్రారి, దశరత, నర్సింహ, శారద తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు విద్య, వైద్యం అందించడమే బిజెపి లక్ష్యం

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్...**

**యాదగిరిగుట్ట జులై 30 (వార్త వేదిక సూర్య) :** మెడికల్ విద్య విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా వాస్తవ విరుద్ధమైనవి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాలే వాటికి సమాధానం చెబుతున్నాయి. 2014లో దేశంలో 387 మెడికల్ కాలేజీలు ఉండగా, నేడు వాటి సంఖ్య 844కు పెరిగింది. ఎంబీబీఎస్ సీట్లు 51,348 నుంచి 1,39,489కు, పీజీ సీట్లు 31,185 నుంచి 86,360కు పెరిగాయి. (ఎయిమ్స్ ) సంస్థల సంఖ్య కూడా గణనీయంగా విస్తరించింది.

ఈ అభివృద్ధికి తెలంగాణలోని ఎయిమ్స్ బీబీనగర్ ప్రత్యక్ష సాక్ష్యం. ఒకప్పుడు తెలంగాణలో ఎయిమ్స్ లేకపోగా, నేడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు చేసి వైద్య విద్యతో పాటు ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వమే,తెలంగాణ ప్రజలకు ఎయిమ్స్ ను ఇచ్చిన మోదీ ప్రభుత్వం ఒకవైపు ఉంటే, అదే ప్రభుత్వంపై మెడికల్ విద్యను నాశనం చేసిందని ఆరోపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమే,

విమర్శలు చేయాలంటే వాస్తవాల ఆధారంగా చేయాలి. కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యను విస్తరించిందా లేదా అన్నదానికి బీబీనగర్ ఎయిమ్స్ ప్రత్యక్ష నిదర్శనం.

ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మకుండా, అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ అన్నారు.



# ముత్తిరెడ్డిగూడెంలో హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

ముత్తిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఇంటింటికీ హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగె బాలరాజు, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న మాట్లాడుతూ.. పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి మొక్కలు అందిస్తున్నామని, వీటిని ఇంటి ఆవరణలో నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య | VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY | సంపుటి : 2, సంచిక : 72 || శుక్రవారం జులై 31, 2026 ||



యాదాద్రి భువనగిరి

# ప్రభుత్వ సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మోత్కూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య అన్నారు గురువారం స్థానిక ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు బెడ్ షీట్స్ కార్పెట్లు ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో విద్యాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు భారీగా పెంచారని, నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు.

వసతిగృహ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గర్వపడేలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కామటి అరుణ, విద్యార్థినీలు చైత్ర, గుడిపాటి సిరి, సంపద, కొనతం భవాని,సరబోజు రితిక, కమ్మగాని మధుప్రియ, కాటన్ మను, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమీక్ష సమావేశం



**రామన్నపేట జూలై 30 (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడం మరియు అరుతడి (ప్రత్యామ్నాయ) పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి శోభారాణి గారు (గ్రా సీఈఓ) మాట్లాడుతూ, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రతి గ్రామంలో జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ (పత్తి కుంట), ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణం చేపట్టడంతో పాటు, రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని సర్పంచులు మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి గారు, ఎంపీడీఓ రాములు గారు, తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి గారు, ఎంపీఓ రఫీ గారు, ఏపీఓ వెంకన్న గారు, ఏఐఏ ఏజాజ్ అలీ ఖాన్ గారు, ఏపీఎం జానీ గారు, అలాగే మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సి.సిలు,మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కమలాకర్ రెడ్డి ఔదార్యం



**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని ఎం పీ.యూ.పి.ఎస్. పాలడుగు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సుమారు 7 ఏళ్లు సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన కమలాకర్ రెడ్డి ,పదవీ విరమణ పొందారు. పదవి విరమణ పొందిన అనంతరం నెల రోజుల తర్వాత గురువారం ఆ పాఠశాలను సందర్శించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి అన్ని తరగతుల విద్యార్థులకు పెన్నులు, డ్రాయింగ్ బుక్‌లెట్లను బహుకరించారు. అదేవిధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఆయాలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆ ప్రధానోపాధ్యాయులు వెంకటగిరి , గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కమలాకర్ రెడ్డి సేవాభావాన్ని పలువురు అభినందిస్తూ,ఆయన చేసిన సహాయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

# త్రాగునీటి సరఫరా లేక రోడ్డెక్కిన మహిళలు

**మోత్కూరు, తిరుమలగిరి ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో**



**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** త్రాగునీటి సరఫరా లేక తాము త్రీవ ఇబ్బందులు పడుతున్నామని మోత్కూరు మున్సిపల్ పరిధిలోని యాదవ కాలనీవాసులు తెలిపారు. గురువారం త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోత్కూరు బిబి తిరుమలగిరి ప్రధాన రహదారిపై సుమారు అర్ధగంట సేపు ఖాళీ బిందెలతో ఆ కాలనీ మహిళలు గురువారం మోత్కూరుబిబి తిరుమలగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత నెల రోజులుగా నల్లాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్, ఆర్ బ్ల్యూఎస్ అధికారులకు ,పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్ని ఇక్కడే ఉన్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు నీటి సమస్య పరిష్కారం పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో చేస్తున్న మహిళలకు హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా అక్కడి చేరుకొని సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తొట్ల రుక్కమ్మ , ఎండి ఖాజా, పురుగుల మల్లమ్మ, జటంగి రేణుక, పురుగుల లింగమ్మ, ఎండి షబానా,పురుగుల పవిత్ర,లలిత,సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పునరుద్ధరణ

**మోత్కూరు, జూలై 30 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని యాదవ కాలనీలో త్రాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడడంతో ఆ కాలనీని మహిళలు గురువారం మోత్కూరు బిబితిరుమలగిరి ప్రధాన రహదారిపై ఆందోళన చేసిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య , మిషన్ భగీరథ గ్రిడ్ అసిస్టెంట్ ఇంజనీర్ నితిన్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టి దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ను అత్యవసర ప్రతిపాదికన మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మినీ ట్యాంక్ బండ్ (చెరువు కట్ట) పనుల సందర్భంగా మిషన్ భగీరథ ప్రధాన త్రాగునీటి పైప్ లైన్ పూర్తిగా దెబ్బ తినడంతో యాదవ కాలనీ తో పాటు పరిసర ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ప్రతిరోజు నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు దెబ్బతిన్న పైప్ లైన్ మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి మిషన్ భగీరథ పైప్ లైన్ ను మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి పూర్తిగా పునరుద్దించారు. తమ త్రాగునీటి వెంటనే పరిష్కరించిన సంబంధిత అధికారులకు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు విశిష్టత

**- వివరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్**



**యాదగిరిగుట్ట జులై 30 (వార్త వేదిక సూర్య) :** ఆషాడ మాసంలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు మహిళలకు ఎంతో దోహదపడుతుందని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ అన్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయము ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్, మహిళా కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తో కలిసి అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకొని, గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ గోరింటాకు వేడుకలు మహిళలకు అదృష్టం ఆరోగ్యాల సంగమం అని కుల, మతాలకు అతీతంగా జరుపుకునే వేడుకయిం దని అన్నారు. ఆషాడం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరికి గోరింటాకు గుర్తుకు వస్తుందని దీంతో ఇంటింటా గోరింటాకు సందడి నెలకొంటుందని తెలిపారు. మహిళల జీవితాలతో ముడిపడి ఉన్న గోరింటాకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. అన్నదమ్ములు, చెల్లెల బంధాన్ని, భార్యాభర్తల సంబంధాన్ని పెంపొందించడానికి ఇది తెలియజేయుచున్నదని ప్రజల నమ్మకం. అతివల చేతుల అందాన్ని మరింత పెంచడంతోపాటు ఆరోగ్య సమస్యలకు చెక్కు పెట్టడంలో గోరింటాకు ప్రత్యేకత ఉందన్నారు. ఆనాటి నుంచి వస్తున్న తెలంగాణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలియజేయడానికి గోరింటాకు ఇందుకు నిదర్శనం అని తెలిపారు. కార్యక్రమంలో బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, బోడ రాధా , కో ఆప్షన్ సభ్యులు గౌలికార్ అరుణ, బండి జంగమ్మ, ఎండి రహిమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 22,23,24 తేదీలలో రాష్ట్ర 4వ మహాసభలు



**భువనగిరి టౌన్ జూలై 30 వార్తా వేదిక సూర్య**

ఆగష్టు 22,23,24 తేదీలలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగిచెర్లలో జరిగే జి ఎం పి ఎస్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. గురువారం జి ఎం పి ఎస్ జిల్లా కమిటీ సమావేశం వెటర్నరీ మీటింగ్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకందారులు తరతరాలుగా వృత్తిని చేసుకుంటూ సమాజానికి బలమైన ఆహారాన్నిస్తూ వీరు మాత్రం సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. గొర్రెల కాపరులను చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం పోరాడటానికి గత 30 సంవత్సరాలుగా గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం పోరాడి అనేక ఫలితాలను సాధించింది. అందులో భాగంగానే యాదాద్రి జిల్లాలో గొర్ల కాపరులను ఐక్యం చేసి రోడ్ల పైన జీవాలను తెప్పించి రాస్తారోకో చేసి భూస్వాములను పెత్తందారులను ఎదిరించి గొర్రెల,మేకలకు ఉచితంగా మేత మేపుకునే విధంగా జీవోను తీసుకొచ్చిందనీ అన్నారు. దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నాటి ఉమ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుంది. జీవాలకు మందులు,పశువుల డాక్టర్లను,మేత భూములను,తుమ్మ చెట్లపై హక్కులను, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియో,సబ్సిడీ రుణాలు సాధించాము. ఈ నేపథ్యంలోనే జి.ఎం.పిఎస్ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు 22,23,24తేదీలలో చెంగిచెర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు గొల్ల,కురుమలు, విద్యావంతులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మా,ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సిహ్మా,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,జోగు శ్రీనివాస్,సోషల్ మీడియా బాధ్యులు క్యాసాని నవీన్,జిల్లా కమిటీ సభ్యులు నారి వెంకటేష్,బీమనబోయిన బాలరాజు,బుగ్గ చంద్రమౌళి,గునమోని అయిలయ్య,పాక జహాంగీర్,యెల్లంల వెంకటేష్,దేవునూరి బాలయ్య,గజ్జి పాండు, రామ్మల్లయ్య పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ముమ్మరంగా మొక్కల పంపిణీ

**పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ఇంటింటికీ మొక్కలు**

**పాల్గొన్న సర్పంచులు, పంచాయతీ పాలకవర్గాలు**



**మోటకొండూరు, జులై 30 (వార్త వేధిక సూర్య):-.** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం హరితహారంలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. పచ్చదనం పెంచడమే లక్ష్యంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ప్రజలకు మొక్కలను అందించి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. చాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీను, వార్డు సభ్యుడు ఈర్ల మైసయ్య పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు. ముత్తిరెడ్డిగూడెం లో సర్పంచ్ బుడిగే బాలరాజు, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు అందించారు. నాంచారిపేట లో సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్,మాటూరు గ్రామంలో సర్పంచ్ జెన్న సిద్ధులు పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని, పంచాయతీ అందించిన ప్రతి మొక్కనూ ఇంటి ఆవరణలో నాటి సంరక్షించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఇంకుడు గుంతలు నిర్మించాలి

**బీఆర్ఎస్ నాయకులు గుజ్జ పవన్ స్ డి వసీమ్**



**భువనగిరి టౌన్ జూలై 30వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ బీఆర్ఎస్ నాయకులు గుజ్జ పవన్ వినతిపత్రం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భువనగిరి పట్టణంలో తగినంత వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయిందని, అనేక ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడం, తాగునీటి నల్లాలు సరిగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో కనీసం 30 నుంచి 40 ఇంకుడు గుంతలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కమిషనర్, చైర్‌పర్సన్ కోరారు ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు భవిష్యత్తులో తాగునీటి సమస్యను గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని చెప్పారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పట్టణవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు మహేష్ మాందువ, నరికడప విగ్నేష్, భాను, ఈశ్వర్,రిషి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**